క్లుప్తంగా

ఇసుక టిప్పర్ పట్టివేత

ఉండవెల్లి: మండలంలోని డి.బూడిదపాడు శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను పెట్రోలింగ్ పోలీసులు పట్టుకున్నట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు. వగిడ్యాల మండలం పాతకోటకు చెందిన శివకుమార్ టిప్పర్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. అదే విధంగా టిప్పర్ యజమాని విజయ్ కుమార్‌పై కూడా కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి

కేటీదొడ్డి: రాష్ట్రంలోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో జరుగుతున్న వరుస సంఘటనలపై ప్రభుత్వం సానుకులంగా స్పందించి పురుగులు లేని సన్న బియ్యాని సరఫరా చేయాలని పీఆర్టీయూటీఎస్ మండల శాఖ నాయకుడు వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, పీఆర్టీయూ నాయకులు విజయభాస్కర్, ఉమామహేశ్వర్, సురేందర్, మోహన్, మురళి, ఆంజనేయులు, తన్వీర్, అహ్మద్, శంకర్, సాయన్న, పాంటన్న, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ఉండవెల్లి: జాతీయ రహదారిపై ఉండవెల్లి శివారులో కర్నూల్ నుంచి మానవపాడు మండలం నారాయణపురం గ్రామానికి నారాయణ బైక్‌పై ప్రయాణిస్తుండగా వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో అతనికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుడిని 108లో కర్నూల్ జనరల్ ఆసుపత్రికి తరలించారు.

బల్గెరలో ఎయిడ్స్‌పై ర్యాలీ



గద్వాల(గట్టు): ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా బల్గెర గ్రామంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. భవిష్యత్ భారత్, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ బాలరాజు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. వ్యాధి సంక్రమణ, నిర్ధారణ తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో లైవ్లీ ఉడ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు సపోర్ట్ ఆఫీసర్ ముని, కమ్యూనిటీ ఆర్గనైజర్లు ప్రతాప్, నాగరాజు, పరమేష్, వాల్మీకి, హలీంపాష, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

దాడులకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



శాంతినగర్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా వడ్డేపల్లి మండల పరిధిలోని జూలెకల్ గ్రామంలో ఆదివారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. హిందువులను లక్ష్యంగా చేసుకుని హింసకు పాల్పడటం తీవ్రంగా కలచివేస్తోందన్నారు. ఈ విషయంలో ఐక్యరాజ్యసమితి కలుగజేసుకోవాలని యువకులు కోరారు. కార్యక్రమంలో గోపాల్, శేఖర్, వెంకట్, రవి, భాస్కర్, మధు, అంజి, దామోదర్, అశోక్, రమేష్, నాగులు, బీచుపల్లి, శ్రీధర్, జయన్న తదిరులు పాల్గొన్నారు.

బహిరంగంగా మద్యం తాగితే చర్యలు



గద్వాల(ధరూరు) : మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ పరిసరాల్లో మద్యం సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై షుకూర్ తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆయన పోలీసులతో కలిసి రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. ఈ క్రమంలో అక్కడ మద్యం సేవిస్తూ కనిపించిన కొండాపురానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆలయాల సమీపాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాలకు మేత కరువు

ట్రాక్టర్ వరిగడ్డి ధర రూ.19 వేలు

- ఇబ్బందులు పడుతున్న అన్నదాతలు
- కబేళాలకు తరలుతున్న వైనం



ట్రాక్టర్‌లో వరిగడ్డిని తరలిస్తున్న రైతు

అయిజ: అలంపూర్ నియోజకవర్గంలో రైతులు యేడాది కేడాదికి సాంప్రదాయ పంటలు సాగు తగ్గించి వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో నియోజకవర్గంలో తీవ్రమైన పశుగ్రాసం కొరత ఏర్పడింది. సాగునీటి వనరులున్న ప్రదేశాల్లో వానాకాలంలో పండించిన వరి పంట ద్వారా లభించిన వరిగడ్డి మాత్రమే పశువుల మేతకు ఆధారమయ్యింది. కృష్ణానది పరివాహిక ప్రదేశాల్లో సాగు చేసిన పశుగ్రాసంపై నియోజకర్గం రైతులు ఆధారపడాల్సి వస్తోంది.

తగ్గిన ఆహార పంటల సాగు..

అలంపూర్ నియోజకవర్గంలో వరి, సజ్జ, మొక్క జొన్న, కొర్ర, కంది పంటల సాగు ఘణనీయంగా తగ్గిపోయింది. ప్రత్యామ్నాయంగా మిరప, పత్తి పంటలు ఎక్కువగా సాగు చేస్తున్నారు. దీంతో పశుగ్రాసం కొరత తీవ్రమైంది.

పెరిగిన వరిగడ్డి ధర...

ఆర్డీఎస్ ఆయకట్టుతోపాటు, కృష్ణా నదీ పరీవాహిక ప్రాంతాల్లో, బోరుబావులు ఉన్న ప్రదేశాల్లో ఆహార ధాన్యాల పంటలు ఎక్కువగా సాగు చేయకపోవడంతో ఎకరంలో పండిన వరిగడ్డి ధర రూ.5,000 చేరుకుంది. ట్రాక్టర్ వరిగడ్డి కావాలంటే మూడు ఎకరాల్లో సాగుచేసన వరిగడ్డి సేకరించాలి. దాని కోసం రూ. 15,000 ఖర్చుపెట్టాలి. దాన్ని ఇతర గ్రామాలకు తరలించాలంటే కిరాయి, రూ.2,000, కూలీల ఖర్చు రూ. 2,000 అవుతుంది. దీంతో మొత్తం ట్రాక్టర్ వరిగడ్డి ఖర్చు రూ.19,000 అవుతుందని రైతులు పేర్కొన్నారు.

అలంపూర్ నియోజకవర్గంలో పశువుల సంఖ్య

మండలం	గొర్రెలు	గేదెలు	ఆవులు, ఎద్దులు
అయిజ	65348	8921	6431
ఇటిక్యాల	82132	4662	5623
మానవపాడు	35120	4506	2706
అలంపూర్	52425	3240	2987
ఉండవెల్లి	43322	4286	2732
వడ్డేపల్లి	51289	3998	3826
రాజోళి	42311	5126	3824

పశుగ్రాసం కొరతగా ఉంది..



రైతులు వాణిజ్య పంటలు సాగు చేయడంతో పశుగ్రాసానికి కొరత ఏర్పడింది. వేరుశనుగ, కంది, జొన్న పంటలు పండితేనే పశువులకు మేత పుష్కలంగా లభిస్తుంది. పశుగ్రాసం లభించకపోవడంతో వరిగడ్డిని ఎక్కువ ధరలకు కొనాల్సిన పరిస్థితి ఏర్పడింది.

\- తిప్పన్న, రైతు, ఈడుగోనిపల్లి

ప్రభుత్వం ప్రోత్సహించాలి..



సాంప్రదాయ పంటలు పండిస్తేనే పశువులకు మేత దొరుకుతుంది. గిట్టుబాటు ధర లభించడం లేదని రైతులు వాణిజ్య పంటను సాగు చేస్తున్నారు. ప్రభుత్వం సంప్రదాయ పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి. గడ్డి విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయాలి.

\- గోవిందురెడ్డి, రైతు, జడదొడ్డి

పచ్చిగడ్డి సాగుచేయాలి..



రైతులు పశుగ్రాసానికి సంబంధించిన పంటలు సాగు చేయకపోవడంతో పశుగ్రాసం కొరత ఏర్పడింది. బోరు బావులు ఉన్న ప్రదేశాల్లో పచ్చిగడ్డికి సంబంధించిన విత్తనాలు చల్లి పశుగ్రాసాన్ని పెంచాలి. దీంతో కొంతమేర పశుగ్రాసం కొరతను తగ్గించుకోవచ్చు.

\- జనార్దన్, మండల వ్యవసాయ అధికారి

కానిస్టేబుల్ కృష్ణయ్యకు ఘన నివాళి



కృష్ణయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

గద్వాల : ప్రత్యేక తెలంగాణ కోసం అమరుడైన కానిస్టేబుల్ కృష్ణయ్య వర్ధంతిని పురస్కరించుకుని తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని స్మృతివనంలో కానిస్టేబుల్ కృష్ణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కబీర్‌దాస్ నర్సింహ్మ మాట్లాడుతూ.. మలిదశ ఉద్యమంలో మొట్టమొదటగా ప్రాణాలు అర్పించిన కానిస్టేబుల్ కృష్ణయ్య సేవలు మరువలేనివని కొనియాడారు. కృష్ణయ్య జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జనార్దన్, శంకర్, కేశవులు, శ్రీను, రఘు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ స్పెషల్ డ్రైవ్



అయిజ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం మున్సిపాలిటీలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించిన్నట్లు మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ రాజయ్య తెలిపారు. ఈ నెల 3న నిర్వహించనున్న అర్బన్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులను సత్కరించనున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు



మల్దకల్‌లో వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో ఎంఈఓ సురేష్



అయిజలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

గద్వాల: ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో విద్యార్థులకు పునరుద్ధరించదగిన శక్తి వనరులు అనే అంశంపై మండల స్థాయి వ్యాస రచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రథమ స్థానంలో నోబుల్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న దీక్షా, ద్వితీయ స్థానంలో బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న జి.పల్లవి, తృతీయ స్థానంలో ప్రాక్టిసింగ్ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న బి.లక్ష్మీలకు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణ రెడ్డి, శ్రీధర్, నర్సింహులు, వీరేష్, సీఆర్‌పీలు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

అయిజ: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం విద్యార్థులకు మండల స్థాయిలో 'శక్తివనరులు' అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ రాములు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రంలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గద్వాల(కేటీదొడ్డి): మండలంలోని నందిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఎంఈఓ వెంకటేశ్వర్‌రావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం విజయ్ భాస్కర్, సీఆర్‌పీ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

గద్వాల(మల్దకల్): మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇన్‌చార్జీ ఎంఈఓ సురేష్ హజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లి తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జాకీర్‌హుసేన్, జ్యోతి, పద్మ, విజయలక్ష్మి , ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

గద్వాల(ధరూరు): ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.' ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలు' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు జీహెచ్ఎం ప్రతాప్‌రెడ్డి తెలిపారు. అనంతరం విజేతలకు ఇన్‌చార్జి ఎంఈఓ రవీంద్రబాబు, జీహెచ్ఎం ప్రతాప్‌రెడ్డి ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సీఆర్‌పీ నర్సింహులు, బతుకన్న తదితరులు పాల్గొన్నారు.

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు



ధరూరు ఎంబీ చర్చిలో చిన్నారుల నృత్య ప్రదర్శన

గద్వాల(ధరూరు): మండలంలోని ఆయా గ్రామాల్లోని చర్చిల్లో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. డిసెంబరు నెల మొదటి ఆదివారం కావడంతో ప్రభు బల్లారాధన కార్యక్రమాలు చేపట్టారు. మండల కేంద్రంలోని ఎంబీ షాలేము మందిరంతో పాటు హోసన్నా, మరనాథ విశ్వాస సమాజ మందిరం, కల్వరి చర్చిల్లో ఆరాధన కార్యక్రమాలు చేశారు. చిల్డ్రన్స్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. చిన్నారులచే కేట్ చేయించి పంచిపెట్టారు. కార్యక్రమాల్లో పాస్టర్లు సీపీ యూధా ప్రసాద్, అబ్రహం, కృపరాజ్, కరుణాకర్‌లతో పాటు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సింహగర్జన సభకు తరలిన నాయకులు



మానవపాడు నుంచి మాలల సింహగర్జన సభకు వెళ్తున్న నాయకులు



అయిజ నుంచి సింహగర్జన సభకు వెళ్తున్న నాయకులు

అయిజ: హైదరాబాద్‌లో మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించిన సింహ గర్జన కార్యక్రమానికి ఆదివారం మాల మహానాడు నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మాల నరసింహులు, తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లికార్జున్, మండలాధ్యక్షుడు శివరాజ్, గౌరవ అధ్యక్షుడు తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

మానవపాడు: ఎస్సీ వర్గీకరణ పేరుతో విడదీసి పోలిస్తే ఊరుకోమని, మాలల ఉద్యమం ఉధృతం చేస్తామని, మాలల జాగో కార్యక్రమాన్ని విజయవంతం చేసి భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని మాల కమిటీ యువనాయకుడు మాల మహేష్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రం నుంచి మాలల సింహగర్జన సభకు భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో రామకృష్ణ, పెద్దశ్రీను, మహేష్, శ్రీను, స్వాములు, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

యూత్ సదస్సు విజయవంతం చేయాలి



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న టీజేఎస్ నాయకులు

శాంతినగర్ : ఈ నెల 3న శాంతినగర్‌లోని అమర వీరుల స్థూపం వద్ద నిర్వహించనున్న యూత్ సదస్సును విజయవంతం చేయాలని టీజేఎస్ ఇన్‌చార్జి రామ్మోహన్ కోరారు. ప్రత్యేక తెలంగాణ కొరకు అమరుడైన శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళులు అర్పించేందుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలంగాణ యూత్ సదస్సు పేరిట ముద్రించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మధు, ప్రధాన కార్యదర్శి మహబూబ్‌బాష, టీజేఎస్ నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు



అలంపూర్ : దక్షిణ కాశీ అలంపూర్ క్షేత్రంలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. సీఐ రవిబాబు స్వయంగా పర్యవేక్షించారు. అలంపూర్ క్షేత్రంలో వెలిసిన శ్రీజోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర స్వామి దర్శనానికి కార్తీక మాసం చివరి రోజుతో పాటు అమావాస్యం ఉండటంతో భక్తులు వేలాదిగా తరలి వచ్చారు. ప్రైవేటు వాహనాలు, సొంత వానాల్లో రావడంతో ఆలయ సముదాయంలో ట్రాఫిక్ సమస్య ఏర్పాడింది. భక్తులు భారీగా వస్తుండటంతో సీఐ రవిబాబు, ఎస్ఐ వెంకటస్వామి తమ సిబ్బందితో కలిసి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టారు. వాహనాలు రోడ్లపై నిలువకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెత్త తొలగించండి సారూ

గద్వాల(గట్టు): మండల కేంద్రంలోని సంత బజారులో చెత్త పేరుకుపోయింది. వారం క్రితం వరకు గట్టు భవానీమాతా జాతర ఉత్సవాలను నిర్వహించారు. సంత బజారు ఆవరణలో జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ దుకాణాలను ఖాళీ చేసి, మరో చోటుకు వెళ్లారు. అయితే చావిడి నుంచి భవానీమాత దేవాలయం వరకు చెత్తాచెదారం రోడ్డుపై పేరుకుపోయింది. ప్రాథమిక పాఠశాల ముందు భాగంలో చెత్త పేరుకుపోయి, పందుల సంచారం ఎక్కువైంది. దారి పొడవునా చెత్త, చెదారం నిండటంతో పాఠశాలకు విద్యార్థులు, ఉపాధ్యాయులు దుర్గంధం భరించలేక పోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంత బజారు ఆవరణను శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు.



గట్టు ప్రాథమిక పాఠశాల ఎదుట చెత్తా చెదారం, పందుల సంచారం

ఘనంగా కార్తీకమాస ముగింపు పూజలు



అమరవాయిలో శివాలయం వద్ద అన్నదానం చేస్తున్న భక్తులు



వెంకటాపురం ఆలయంలో కిటకిటలాడుతున్న భక్తులు



డి.బూడిదపాడులో ప్రత్యేక అలంకరణలో ఆంజనేయస్వామి



చిన్నపోతులపాడులో శివలింగాకారంలో దీపాలు వెలిగించిన మహిళలు

గద్వాల (ధరూరు): మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ఆదివారం అమావాస్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంతో పాటు పెద్ద చింతరేవుల, అల్వాలపాడు ఆంజనేయ స్వామి, కోతులగిద్ద అరణ్జేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

గద్వాల(మల్దకల్): మండలంలోని వివిధ ప్రధాన ఆలయాల్లో ఆదివారం భక్తులు అమావాస్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిశిలా క్షేత్రం స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు పాల్గొన్నారు.

శాంతినగర్ : కార్తీకమాసం చివరి రోజైన ఆదివారం అమావాస్య పర్వదినం సందర్భంగా వివిధ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజు ఆలయాల్లో 365 ఒత్తుల దీపాలు ఆవు నేతితో వెలిగించి కార్తీక పూజలకు ముగింపు పలికారు.

అయిజ: కార్తీక మాసం ఆఖరి రోజు సందర్భంగా మండలంలోని కురువపల్లి శివాలయంలో వేద పండితులు శివపార్వతుల కల్యాణం కనులపండువగా నిర్వహించారు. సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సంకాపురం రాముడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

మానవపాడు: మండలంలోని ఆయా గ్రామాలలో ఆదివారం అమావాస్య పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో వేల సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు.

రాజోళి: మండల కేంద్రం రాజోళితో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం అమావాస్య సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుంగభద్ర నది మధ్యలోని రాంపాటి శివాలయంలో మాలధారులు ప్రత్యేక పూజలు చేశారు.

ఉండవెల్లి: ఆదివారం అమావాస్య, కార్తీక మాసం చివరి రోజు కావడంతో డి.బూడిదపాడు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

గద్వాల(కేటీదొడ్డి): మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని వెలసిన శ్రీ పాగుంట లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం చివరిరోజు అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు స్వామి వారికి అభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఇటిక్యాల: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో కార్తీక అమావాస్య పురస్కరించుకొని ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దదిన్నె ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకులు ఆకుపూజ, పంచామృత అభిషేకం వంటి విశేష పూజలు చేశారు. వావిలాల అభయాంజనేయస్వామి ఆలయంలో లక్ష దీపోత్సవం, బుడ్డారెడ్డిపల్లి అంతరాష్ట్ర భజన పోటీలు అట్టహాసంగా నిర్వహించారు.



కురువపల్లిలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు



వావిలాలలో లక్ష దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు



రాంపాటి శివాలయంలో పూజలు చేస్తున్న శివ స్వాములు